


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 334 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 13-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్ దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు మా హార్ధిక శుభాకాంక్షలు




**- కొత్త ఐడీ కావాలంటే కాసులివ్వండి..!! -**
**వివాదంగా మారిన బీఫ్ బార్బెక్యూ తయారీ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** రాజకీయ విభేదాలు మాత్రమే ఉండాల్సిన చోట పగలు సెగలు కక్కుతున్నాయి. సిద్ధాంత వైరుధ్యాలతో చమత్కార బాణాలు రువ్వుకోవలసిన చోట అలవోకగా బూతులు ప్రవహిస్తున్నాయి. విధానాలపైన మాత్రమే విభేదించాల్సిన వాళ్లు ముష్టిఘాతాలకు సైతం వెనుకాడటం లేదు. నిర్దిష్టమైన వేదికలపైన మాత్రమే అభిప్రాయాలతో విభేదించాల్సినవాళ్లు... చొక్కా చేతులు మడిచి కొట్టుకొనే వరకూ వెళుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులు అంతవరకే పరిమితం కాకుండా ఆగర్భ శత్రువులుగా మారిపోతున్నారు. పండుగలు, శుభకార్యాలలో కలసినప్పుడు ఆలింగనాలు చేసుకోవలసిన వాళ్లు ఎదుటి వారి చావులను కోరుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో చోటుచేసుకుంటున్న పరిణామాలు రాజకీయాల పట్ల సామాన్య ప్రజల్లో జుగుప్సను కలిగిస్తున్నాయి. విడిపోయిన తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడవలసిందిపోయి రాజకీయ వైషమ్యాలలో కూరుకుపోతున్నాయి. ప్రజాసేవకు మాత్రమే రాజకీయాలలోకి వస్తున్నామని చెప్పుకొనేవారు చంపుతాం లేదా చస్తాం అని సవాళ్లు విసురుకోవడం ఏమిటి? నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు తెలంగాణకు కూడా విస్తరించడం ఏమిటి? తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభమైన రోజు నుంచి రెండు మూడు రోజుల పాటు చోటుచేసుకున్న పరిణామాలు, సంఘటనలను గమనిస్తే తెలుగునాట రాజకీయాలకు ఏదో శాపం చుట్టుకున్నట్టు అనిపిస్తోంది. ప్రజాసేవ చేయడానికి రాజకీయ నాయకులు ఇంతలా

# నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుదాం

**- వచ్చే 20 ఏళ్లకు బ్రిక్స్‌లో సంస్కరణలు అమలుచేయాలి - ఐరాస భద్రతా మండలిని విస్తరించే సమయమిదే - 'బ్రిక్స్' ప్రారంభోపన్యాసంలో ప్రధాని నరేంద్ర మోదీ**




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** ప్రపంచ ఆర్థిక, రాజకీయ విధాన నిర్ణయాల్లో సమూల మార్పులకు బ్రిక్స్ దేశాలు నడుం బిగించాలని ప్రధాని మోదీ కోరారు. ఇకపై ఎంతమాత్రమూ నిర్ణయాలను అనుసరించే దేశాలుగా ఉండిపోకూడదని, విధాన నిర్ణయాలు తీసుకొనే శక్తులుగా ఎదుగుదామని పిలుపునిచ్చారు. రెండు రోజుల బ్రిక్స్ వార్షిక శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా శనివారం ఆయన కూటమి అధ్యక్ష హోదాలో ప్రారంభోపన్యాసం చేశారు. అంతర్జాతీయ పాలనా విధానాల్లో సంస్కరణల కోసం 10 పాయింట్ల ఫార్ములాను ప్రతిపాదించారు. బ్రిక్స్‌లో సభ్యదేశాల మధ్య మరింత సమన్వయం కోసం త్రయోకా వ్యవస్థను సూచించారు. 'అంతర్జాతీయ పాలనా విధానం ప్రస్తుతం ప్రత్యేక హక్కుల పిరమిడ్‌లా ఉంది. పిరమిడ్ శిఖరంపై ఉన్నవాళ్లు (దేశాలు) తీసుకొనే నిర్ణయాలను కిందిభాగంలో ఉండేవాళ్లు అనుసరిస్తున్నారు.




**- ప్రజల భాగస్వామ్యంతో నం.1గా ఏపీ: చంద్రబాబు - ఏపీ సురక్షితమైన చేతుల్లో ఉంది: నడ్డా - 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభం**

**అమరావతి, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** రాష్ట్ర వైద్యరంగంలో సంజీవని పథకం గేమ్‌చేంజర్‌గా మారనుందని సీఎం చంద్రబాబు అన్నారు. వచ్చే జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి శనివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వారిద్దరూ సందర్శించి, ప్రారంభించారు. అనంతరం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్క్ ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వైద్యారోగ్య రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.




# టిజేడబ్ల్యూ ఏ,జాతీయ సలహాదారుగా,కొండ మల్లేశం గౌడ్

## - జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం మరింత బలంగా గళం



యాదాద్రి జిల్లా: రామన్నపేట సెప్టెంబర్ 12 (వన్ నేషన్): తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజేడబ్ల్యూఏ, జాతీయ సలహాదారుగా స్థానికం జాతీయ తెలుగు దినపత్రిక సీఈఓ, చీఫ్ ఎడిటర్ కొండ మల్లేశం గౌడ్ నియమితులయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం,ఐక్యత కోసం టీ జె డబ్ల్యూటీఏ,చేపడుతున్న కార్యక్రమాలకు ఆయన అనుభవం, సేవలు మరింత బలాన్నిస్తాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం నాగోల్‌లోని స్థానికం జాతీయ, తెలుగుదినపత్రిక కార్యాలయంలో డాక్టర్ కొండ మల్లేశంగౌడ్‌ను టీజేడబ్ల్యూఏ, జాతీయ జనరల్ సెక్రటరీ, సందేశం టైమ్స్ సీఈఓ షెట్టి వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సంబంధించిన ఐడీ కార్డు, ట్యాగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా షెట్టి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం, టిజేడబ్ల్యూఏ, నిరంతరం కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వృత్తిపరమైన భద్రత, గౌరవం, ఐక్యత కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ సలహాదారుగా కొండ మల్లేశం గౌడ్ అందించే సూచనలు, సహకారం సంఘానికి ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. జర్నలిస్టుల, సంక్షేమం, వృత్తి, గౌరవం, హక్కుల, పరిరక్షణే లక్ష్యంగా, టిజేడబ్ల్యూఏ,ను మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అన్నారు. కొండ మల్లేశం గౌడ్‌కు టీజేడబ్ల్యూఏ,జాతీయ సలహాదారు బాధ్యతలు అప్పగించడంపై పలువురు. జర్నలిస్టులు, టిజేడబ్ల్యూఏ, ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బీసీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి




హైదరాబాద్, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్): చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల పోరాట వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్, వైస్ చైర్మన్ కొల్లకుంట నాగరాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. కేంద్రం కుల గణనలో ఓబీసీ కాలం చేర్చాలని కోరారు. బీసీ మహిళలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించా లని కోరారు. బీసీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, సబ్సిడీ రుణాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు పెండింగ్ ఫీజులు ఇవ్వకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడానికి నిరసించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసాలకు తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజులను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. బీసీలు తమ పిల్లలను చదివించాలని, అప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చన్నారు. బీసీల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి బీసీ హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వర రావు, రోహిత్, కొటం రమేష్, రాజు బెస్త, నాగరాజు వడ్డేపల్లి తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్‌పై 'హస్తం' గురి..

## మైనంపల్లి మాస్టర్ ప్లాన్!



మల్కాజిగిరి, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్): మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో పార్టీ బలోపేతంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా డివిజన్‌లో వివిధ రంగాల్లో ప్రభావం ఉన్న నాయకులు,వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మంతనాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూర్ అరుణ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది

### 'అవకాశమిస్తే గెలిచి కానుకగా ఇస్తా'

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి విజయం సాధించి, ఆ విజయాన్ని మైనంపల్లి హనుమంతరావుకు కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఠాగూర్ అరుణ్ సింగ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. దీంతో గౌతమ్ నగర్‌లో రాబోయే ఎన్నికలపై రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది.

### కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు

మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రశంసలు కురిపించినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంతరావు విశేషంగా కృషి చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నట్లు తెలిసింది. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# మీ స్వార్థ రాజకీయాలతో సభా సమయాన్ని వృథా చేశారు

**- అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌వ్యవహార శైలిపై శనివారం జూబ్లీహిల్స్ లో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి ఫైర్ - వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంచేసుకోక ప్రతిపక్ష బీఆరెస్, ఎక్కడ సమాధానం చేయాల్సి వస్తుందోనని కాంగ్రెస్ తప్పించుకున్నాయి - ఈ కుట్రలను ప్రజాక్షేత్రంలో బీజేపీ తరపున ఎండగడతాం కీర్తిరెడ్డి**



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్): తెలంగాణ అసెంబ్లీ విలువైన సమయాన్ని తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వృథా చేశాయని మండిపడ్డారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదన్నారు. ఇదే సమయంలో ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందోనేనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కీలక అంశాలపై చర్చకు దూరంగా వెళ్లిందని ఆరోపించారామె.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే

"తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందేనన్న కీర్తిరెడ్డి. ఒకరు అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే.. మరొకరు ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున ప్రశ్నించాల్సిన బాధ్యతను మరిచిపోయారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీల చిల్లర రాజకీయాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు" అని కీర్తిరెడ్డి ఎద్దేవా చేశారు.

### సమస్యలపై చర్చకు సమయం లేదా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయ్యాయంటూ సంబరాలు చేసుకోవడం కంటే, ఈ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాదు రాష్ట్రంలోని జీవో నెం.97తో పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్నికల హామీల అమలు, 22ఏ నిషేధిత భూముల జాబితా వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యలపై వేలాది మంది విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, భూముల యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో.. అసెంబ్లీ వేదికగా వాటిపై చర్చించకుండా రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకే సమయం కేటాయించడం దురదృష్టకరమన్నారు. "ప్రజల సమస్యలపై మాట్లాడటానికి అసెంబ్లీలో సమయం లేదా? రాజకీయ డ్రామాలకు మాత్రం సమయం ఉందా?" అని కీర్తిరెడ్డి ప్రశ్నించారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను ఎండగడతా

అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న రాజకీయాలు ప్రజలకు ఉపయోగపడేవి కావని కీర్తిరెడ్డి అన్నారు. ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని రాజకీయ డ్రామాలు చేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరు. అసెంబ్లీలో జరిగే ప్రతి పరిణామాన్ని ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లి.. ఈ రెండు పార్టీల అసలు రాజకీయ స్వరూపాన్ని ప్రజలకు వివరిస్తాం" అని ఆమె స్పష్టం చేశారు.

### ఆల్టర్నేట్ మేమే

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోయిందని కీర్తిరెడ్డి తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీనే అన్నారు. "గతంలో బీఆర్ఎస్ ప్రజలను నమ్మించి మోసం చేస్తే.. కాంగ్రెస్ అంతకుమించి ప్రజలను నిరాశపరిచింది కాబట్టే.. వాటికి ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఆ మార్పుకు బీజేపీ నాయకత్వం వహిస్తుందని ఆమె అన్న "ఎక్కడైతే ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకున్నారో అక్కడ బీజేపీ బలమైన శక్తిగా ఎదిగిందన్నారు.

### మొన్న ఢిల్లీ.. నిన్న వెస్ట్ బెంగాల్.. రేపు తెలంగాణ..

మొన్న ఢిల్లీ ఆప్, నిన్న వెస్ట్ బెంగాల్ లో టీఎంసీల కోటలు బద్దలు కొట్టినట్లే.. రేపు తెలంగాణలో రైడా అదే తరహాలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ కోటలను బద్దలు కొట్టి... కమలం జెండా ఎగరేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

### బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

తెలంగాణ అభివృద్ధి, యువతకు అవకాశాలు, ప్రజా సంక్షేమం, సుపరిపాలన బీజేపీతోనే సాధ్యమన్నఆమె...

"రాసిపెట్టుకోండి.. రేపు తెలంగాణలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారేనని.. ఇది ప్రధాని నరేంద్ర మోదీ గ్యారంటీ" అని కీర్తిరెడ్డి స్పష్టం చేశారు.

# తెలుగునాట రాజకీయాలకు ఏదో శాపం!

(1వ పేజీ తరువాయి)

పతనం కావాల్సిన అవసరం ఉందా? రాజకీయ పార్టీలపై ప్రజలకు ఇప్పటికే నమ్మకం పోయింది. నాయకులు చెబుతున్న ప్రజాసేవను ప్రజలు ఎగతాళి చేస్తున్నారు. "మీరు సేవ చేయాల్సిన పనిలేదు. మాకు షేవ్ చేయకుండా ఉంటే చాలు"... అన్న స్థితికి జనం వచ్చారు. ఈ కారణంగానే అధికారంలోకి వచ్చిన వారు ఏం చేస్తారో తెలుసు కనుక ప్రజలు కూడా డబ్బు తీసుకొని ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధపడిపోయారు.

దేశవ్యాప్తంగా రాజకీయాలు దిగజారిపోయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో మరింత అధ్వానంగా మారిపోతున్నాయి. అలయ్ బలయ్ చెప్పుకొనే తెలంగాణలో రాజకీయ కక్షలు ఇంతలా రగిలిపోవడానికి కారణం ఏమిటి? చట్టసభల ఔన్నత్యం దిగజారడం ఏమిటి? తెలంగాణ ఉద్యమ సమయంలో భావోద్వేగాలు తీవ్రంగా ఉండేవి కనుక నాటి పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు కోరుకున్న తెలంగాణ రాష్ట్రం వచ్చింది. హాయిగా రాజకీయాలు చేసుకోవచ్చు కదా! ప్రజలు ఇచ్చిన అధికారంతో వీలైతే నాలుగు మంచి పనులు చేసి, మంచి పేరు తెచ్చుకోవచ్చు కదా? అధికారం శాశ్వతం కాదనేది అందరు అంగీకరించే విషయమే. అయినా ప్రతిపక్షంలో కూర్చోవడానికి ససేమిరా అనడం ఏమిటి? ప్రభుత్వాన్ని తాము మాత్రమే నడపగలమని, అన్యులకు చేతకాదని భావించడం ఏమిటి? రాజకీయాలలో తమ ముందు తరం వాళ్లు నెలకొల్పిన ఉన్నత సంప్రదాయాలను తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయకపోవడం ఏమిటి? ఒకప్పుడు ఉద్దండులైన నాయకులు శాసనసభలో చర్చల సందర్భంగా తమ వాక్ చాతుర్యంతో సభలో నవ్వులు పూయించేవారు. ప్రతిపక్షాల నుంచి వచ్చే చమత్కార బాణాలను అధికారపక్షం వారు కూడా ఆస్వాదించేవారు. ముఖ్యమంత్రి సైతం ముసిముసి నవ్వులు నవ్వుకొనేవారు. సభలో వాడిగా వేడిగా చర్చలు జరిగేవి. ఆ తర్వాత సభ వెలుపల అధికార, ప్రతిపక్ష సభ్యులు కలివిడిగా కాఫీలు తాగేవారు.

# ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా పర్యావరణహిత గణేష్ విగ్రహాల తయారీ పోటీ

**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , సెప్టెంబర్ 12:** మట్టి, పసుపుతో వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కాలేజ్, ఎల్‌బీనగర్ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాల తయారీ పోటీని ఆర్ నాగేంద్ర బాబు సెప్టెంబర్ 12, 2026న కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.














ఈ పోటీలో కళాశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు మట్టి, పసుపుతో పర్యావరణహిత వినాయక ప్రతిమలను స్వయంగా తయారు చేశారు. ఆకులు, పూలు తదితర సహజ పదార్థాలతో ప్రతిమలను అందంగా అలంకరిం చారు.

పోటీలో ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలనే సందేశాన్ని వి.సన్నీ, సిద్ధార్థ్ అందించారు. విజేతలు పావానీ, గయత్రి, విష్ణవి, కళ్యాణ్ ఉత్తమంగా రూపొందించిన గణేష్ ప్రతిమలను ఎంపిక చేసి విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.

"హరిత గణేశుడు -- పరిశుభ్రమైన భవిష్యత్తు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణహిత పండుగలపై చైతన్యాన్ని పెంపొందించింది. మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని తగ్గించవచ్చుని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కళాశాల ప్రతినిధులు ఆర్ నాగేంద్ర బాబు తెలిపారు. "మట్టితో వినాయకుడిని తయారు చేసి... ప్రకృతిని కాపాడి... భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దాం" అనే సందేశంతో ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారులు కావ్య శ్రీ ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించారు.

# పిల్లల ఆరోగ్యానికి భరోసా.. వైద్య సేవలకు అంకితమైన డాక్టర్ ఎం. రాజా

**- పదేళ్లకు పైగా అనుభవంతో నవజాత శిశువులు, చిన్నారులకు నాణ్యమైన వైద్యం - గ్రామీణ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు - నిబద్ధత, మానవత్వం, ఆధునిక వైద్య విధానాలతో ప్రత్యేక గుర్తింపు**



**ములుగు, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** పిల్లల ఆరోగ్య సంరక్షణలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ, నవజాత శిశువులు మరియు చిన్నారుల వైద్య నిపుణుడిగా డాక్టర్ ఎం. రాజా విశేష సేవలు అందిస్తున్నారు. పీడియాట్రిక్స్ విభాగంలో పదేళ్లకు పైగా అనుభవంతో, ప్రతి చిన్నారి ఆరోగ్యాన్ని అత్యంత శ్రద్ధగా పర్యవేక్షిస్తూ తల్లిదండ్రులకు భరోసానిచ్చే వైద్యుడిగా ఆయన గుర్తింపు పొందారు. డాక్టర్ ఎం. రాజా కుప్పంలోని పీఈఎస్ఐ ఎంఎస్ఆర్‌లో వైద్య విద్యను అభ్యసించి, అనంతరం ముంబైలోని జగ్జీవన్ రామ్ రైల్వే ఆసుపత్రిలో పిల్లల వైద్య విభాగంలో ఉన్నత శిక్షణను పూర్తి చేశారు. వైద్య రంగంలో తనకున్న పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్య విధానాలకు ప్రాధాన్యతనిస్తూ చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్నారు.

వైద్య సేవలతో పాటు బోధనా రంగంలోనూ అనుభవం కలిగిన డాక్టర్ ఎం. రాజా ములుగులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సహాయ ఆచార్యుడిగా సేవలందించారు. ఈ అనుభవం ఆయన వైద్య నైపుణ్యానికి మరింత బలాన్ని చేకూర్చింది.

### ములుగులో జనని ఆసుపత్రి స్థాపన

గ్రామీణ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఫిబ్రవరి 2022లో ములుగులో జనని ఆసుపత్రిని స్థాపించారు. పట్టణ ప్రాంతాల్లో లభించే వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో ఆసుపత్రి ద్వారా సేవలను కొనసాగిస్తున్నారు.

ప్రత్యేకించి నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో గుర్తించి తగిన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను ఓపికగా నివృత్తి చేయడం ద్వారా వైద్యుడు--రోగి మధ్య నమ్మకమైన సంబంధాన్ని కొనసాగిస్తున్నారు.

డాక్టర్ ఎం. రాజా వైద్య సేవల్లో నాణ్యతతో పాటు అందుబాటు ధరలు, మానవీయత, వ్యక్తిగత శ్రద్ధ, శాస్త్రీయ వైద్య విధానాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం కుటుంబ భవిష్యత్తుతో ముడిపడి ఉందనే భావనతో, పిల్లల ఆరోగ్య సంరక్షణను కేవలం వైద్య బాధ్యతగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ సేవలందిస్తున్నారు.

"ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలి.. ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందాలి" అనే సేవా సంకల్పంతో డాక్టర్ ఎం. రాజా ముందుకు సాగుతున్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన పిల్లల వైద్య సేవలకు మరింత చేరువ కల్పించాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి అభినందనీయం.

# కవాడిగూడలో గోల్డ్ స్టార్ అసోసియేషన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణేష్ ఆగమన వేడుకలు



**కవాడిగూడ, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** హైదరాబాద్‌లోని కవాడిగూడలో గోల్డ్ స్టార్ అసోసియేషన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గణేష్ ఆగమన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధల మధ్య గణనాథుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 50 మంది మహిళలు దీప హారతులతో స్వామివారికి ప్రత్యేకంగా స్వాగతం పలకడం వేడుకకు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీపాల వెలుగులతో పరిసర ప్రాంతమంతా భక్తిమయ వాతావరణంతో నిండిపోయింది. మహిళలు సంప్రదాయబద్ధంగా దీప హారతులు ఇస్తూ గణనాథుడిని ఆహ్వానించారు. భక్తుల జయజయధ్వానాలు, సందడి మధ్య గణేష్ ఆగమనం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో స్థానికులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి స్వాగతం పలికారు. 50 మంది మహిళలు ఒకేసారి దీప హారతులు ఇవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. సంప్రదాయం, భక్తి, సంబరాలు కలిసిన ఈ గణేష్ ఆగమన వేడుక కవాడిగూడలో ప్రత్యేకంగా నిలిచింది.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వల్లెపు మాధవరావు. ప్రజల కష్టాలను పారదోలి సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా వినాయకుడి ఆశీర్వాదం ఉండాలని, రైతులకు మరియు వ్యాపారవేత్తలకు లాభసాటిగా వ్యాపారం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా జాతీయ లోక్ అదాలత్‌లో 1.65 లక్షలకు పైగా కేసులు పరిష్కారం



**రంగారెడ్డి, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 1,65,000కు పైగా కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయని, బాధితులకు రూ. 10.03 కోట్ల నష్టపరిహారం ఇప్పించినట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రకటించింది.

### ప్రధాన విశేషాలు:

బెంచ్‌ల ఏర్పాటు: జిల్లావ్యాప్తంగా మొత్తం 33 లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేసి క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, మోటారు వాహన ప్రమాద బీమా, బ్యాంక్ రికవరీ మరియు ప్రీ-లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. రూ. 10 కోట్ల పరిహారం: పరిష్కారమైన అన్ని కేసులలో కలిపి కక్షిదారులకు మొత్తం రూ. 10,03,33,111 లబ్ధి చేకూరింది. విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించిన ఒక దంపతులకు న్యాయమూర్తులు కౌన్సెలింగ్ నిర్వహించగా, వారు మనస్పర్థలు వీడి తిరిగి కలిసి జీవించేందుకు అంగీకరించారు. శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్డిఎఫ్సి ఆర్గో సంస్థల ద్వారా ప్రమాద బాధితులకు రూ. 80 లక్షల నష్టపరిహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డి ఎల్ ఎస్ ఏ చైర్మన్ కర్ణ కుమార్, ఒకటవ ఎడిజే వినోద్ కుమార్, నాలుగవ ఏ డీజే కె. జయరాం రెడ్డి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి పి. పవన్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ చైర్మన్‌గా నియమితులైన మధు యాష్కి గౌడ్‌కి ఘన సన్మానం



**గడ్డి అన్నారం; సెప్టెంబర్, 12 (వన్ నేషన్) :** గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు గారి ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ మధు యాష్కి గౌడ్ గారి నివాసానికి వెళ్లి, శాలువా మరియు గజ పూలమాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ప్రజా సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో నిరంతరం ముందుండే మధు యాష్కి గౌడ్ గారికి దక్కిన ఈ గౌరవం మనందరికీ గర్వకారణం. వారు ఈ బాధ్యతలో మరింత విజయవంతంగా రాణించి, దేశవ్యాప్తంగా పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గండి జగన్ యాదవ్, మద్దూరి శ్రీనివాస్, వై.వి. కృష్ణారెడ్డి, సాయి కుమార్ (డింపు) మహేష్ తదితరులు పాల్గొన్నారు.మద్దెల సునీల్ బాబు అధ్యక్షులు, గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ.

# భారతరత్న అవార్డును అందుకుంటున్న ఏటి ఆంజనేయులు

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు





**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (వన్‌నేషన్):** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు గారికి అరుదైన గౌరవం తెలంగాణ భాష సాంస్కృతిక సౌజన్యం వారిచే శ్రీ వల్లూరి ఫౌండేషన్ వారు ఏటి ఆంజనేయులు గారికి దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో చేస్తున్నటువంటి కృషిని గుర్తిస్తూ రవీంద్ర భారతిలో వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ సెలబ్రేషన్ లో భాగంగా భారతరత్న పురస్కారాన్ని ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ అవార్డును గౌరవ మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి గారు మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ గారు వారి చేతుల మీదుగా శ్రీ ఏటి ఆంజనేయులు గారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా ఏటి ఆంజనేయులు గారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో ఎంతోమంది నిరుపేదలకు వారు ఉండేటటువంటి సమస్యల పట్ల చొరవ తీసుకొని ఆ సమస్యలను సామరస్యంగా పరిష్కారం చేసినటువంటి సందర్భాలను గుర్తు చేసుకుంటూ భారతదేశంలో ఎక్కడ ఏ స్థాయిలో అవినీతి ఉన్నా కూడా వారి వెంట నీడలా వెంటాడే ఆయుధం సమాచార హక్కు చట్టం అని అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ సమాచార హక్కు చట్టాన్ని భారత రాజ్యాంగంలో పొందుపరచడం వలన నేడు సమాచార హక్కు చట్టం 2005ను దేశంలోని ప్రతి పౌరుడు సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారని అన్నారు ఇంతటి గొప్ప అవకాశం భారత రాజ్యాంగంలో కల్పించినందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి ప్రజలకు పారదర్శకంగా ప్రజలందరికీ సమాన న్యాయం కోసం అవినీతి అంతమే మన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నటువంటి ఈ ఎన్జీవోస్ సంస్థ దేశంలోనే అతిపెద్ద గొప్ప సంస్థగా పేరుందిన విషయాన్ని అందరికీ తెలియజేశారు ఈ సంస్థ ద్వారా ఎంతోమంది అవినీతి అధికారుల భరతం పట్టినటువంటి విశేష అనుభవాలను తెలియజేశారు ఈ భారతదేశంలో ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా చట్టాల మీద అవగాహన పెంచుకున్నట్లయితే ఈ దేశంలో నేరాల సంఖ్య తగ్గి దేశం ప్రగతి బాటలో వెళ్లడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు ప్రత్యేకంగా ఇంతటి గొప్ప అవార్డుకు నన్ను ఎంపిక చేసిన శ్రీ వల్లూరి ఫౌండేషన్ వారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




గౌరవ శ్రీ ఏటి ఆంజనేయులు గారికి భారతరత్న అవార్డును అందిస్తున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు మరియు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు

# శాలిబండ లోని నీల్గిరి

## కేఫ్ లో మంచి రుచికరమైన ప్రీమియం టీ, మస్కా బన్

**శాలిబండ/వన్ నేషన్ :** శాలిబండ మెయిన్ చౌరస్తా సిగ్నల్ ఎదురుగా ఏర్పాటు చేసిన నీల్గిరి కేఫ్ లో మంచి రుచికరమైన ప్రీమియం టీ, మస్కా బన్ ఇతర బేకరీ ఐటమ్స్, స్నాక్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద ప్రీమియం టి, గ్రిల్ మస్కా బన్, మస్కాబన్ , ఎగ్ పఫ్, వెజ్ పఫ్, సమోసా, ఉస్మానియా బిస్కెట్, తోస్ట్ ఎంతో హైజానిక్ గా మంచి రుచితో రీజనబుల్ రేట్లలో లభిస్తున్నట్లు తెలిపారు. మా టీ టేస్ట్, మస్కాబన్ టెస్ట్ ఎంతో స్పెషల్ గా ఉంటుందని ఎక్కడ ఈ విధమైన టేస్ట్ ఉండదని అన్నారు. గత 8 ఏళ్ల క్రితం ఇక్కడ ఈ కేఫ్ ఏర్పాటు చేసి రుచికరమైన రుచులను అందిస్తున్నామని అన్నారు.. ద




అట్లాగే దీనితోపాటు మరో రెండు బ్రాంచ్ లు ఉన్నాయని ఒకటి ఫిసల్ బండ, రెండవది 7 తమ్బ్రు రోడ్డు టోలిచోకిలో ఉన్నాయని అన్నారు. కస్టమర్ తమ టేస్ట్ చూసి రెండు మూడు సార్లు వస్తారని అన్నారు. ఆ విధంగా ఉంటుంది మా టేస్ట్ అని అన్నారు. కావున మీరు కూడా ఒక్కసారి విచ్చేయండి తప్పకుండా మా రుచులను నచ్చుతారని అది మా గ్యారెంటీ అని తెలిపారు. ఇక్కడ టీ అండ్ మస్కాబన్ ఎంతో టేస్టీగా ఉంటుందని రోజు కి రెండు మూడు సార్లు వస్తున్నామని రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

## అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తా: రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు, డి కాసిం వన్ నేషన్ ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచని సోమప్ప మెమోరియల్ హాల్లో శనివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని రాజీవ్ రెడ్డి గారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తానే స్వయంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని, శక్తి వంచన లేకుండా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యతను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

టీడీపీ, కూటమి పార్టీల నుంచి వచ్చే ప్రలోభాలకు ఎవరూ లొంగకుండా, ఎక్కడా రాజీ పడకుండా ప్రతి స్థానంలో ధైర్యంగా పోటీ చేయాలని కార్యకర్తలకు సూచించారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్న ఈ సమయంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తేనే అది నిజమైన ప్రజా విజయమని అన్నారు. పార్టీ అభ్యర్థులు ఓడిపోతే ఆ గ్రామంపై పూర్తిస్థాయి పెత్తనం అధికార పక్షానికి అప్పగించినట్లవుతుందని, అందువల్ల ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని కోరారు.

గత ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా ఎన్నికలు జరిగితే, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా జరగనున్న నేపథ్యంలో కష్టపడి పనిచేస్తే విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు.

### జగన్‌ను చూసి అధికార పక్షంలో భయం

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారిని చూసి అధికార పక్ష నాయకుల్లో భయం నెలకొందని రాజీవ్ రెడ్డి గారు అన్నారు. నిద్ర లేవగానే చంద్రబాబు జగన్ జపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సమర్థవంతమైన నాయకుడిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారని పేర్కొన్నారు.

### పింఛన్ల పేరుతో మరో రాజకీయ డ్రామా

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు పింఛన్ల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మరో రాజకీయ డ్రామాకు తెరలేపుతోందని రాజీవ్ రెడ్డి గారు విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటుతున్నా కొత్తగా ఒక్క పింఛన్ కూడా ఇవ్వకుండా, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో నామమాత్రంగా పింఛన్లు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా బీసీలకు 50 సంవత్సరాల నుంచే పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కొత్త పింఛన్ల పేరుతో హడావుడి చేయడం కాకుండా బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సోదరులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

### హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ పేరుతో సూపర్ సిక్స్‌కు ఎగనామా?





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కలెక్టర్ల సమావేశంలో కొత్తగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని చెప్పడం ప్రజలు గమనించాలని రాజీవ్ రెడ్డి అన్నారు. గతంలోనే హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయినప్పుడు మళ్లీ కొత్తగా మ్యాపింగ్ ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి, సూపర్ సిక్స్ హామీల అమలును పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు, ముఖ్యంగా బీసీలు ఈ వ్యవహారాన్ని నిశితంగా గమనించాలని కోరారు.

### పోలీసుల తీరుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

గోనెగండ్ల, నందవరం మండలాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని రాజీవ్ రెడ్డి గారు తెలిపారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు అండగా పార్టీ తరపున ప్రత్యేక లీగల్ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఏ సమస్య వచ్చినా న్యాయపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని షాడోకు కౌలుకు ఇచ్చారా?

ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని షాడోకు కౌలుకు ఇచ్చినట్లుగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని రాజీవ్ రెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు. ఎక్కడ చూసినా అధికారులను అడ్డుపెట్టుకుని అవినీతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా రాజకీయ కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.

### అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకు సవాల్

వైఎస్సార్‌సీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు మార్చడం తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే కొత్తగా చేసిందేమీ లేదని రాజీవ్ రెడ్డి గారు విమర్శించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసే దమ్ము, ధైర్యం ఎమ్మెల్యేకు ఉందా? అని సవాల్ విసిరారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పోలీసులను వెంటబెట్టుకుని గ్రామాల్లో తిరగడం ఎందుకని ప్రశ్నించారు.

### కార్యకర్తలే నా బలం.. నా ధైర్యం

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే తన బలం, ధైర్యమని రాజీవ్ రెడ్డి గారు అన్నారు. కార్యకర్తల కోసం అవసరమైతే తన ప్రాణాలైనా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎవరికి భయపడకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పోటీ చేయాలని, ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తానే ముందుండి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. కష్టపడి పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయమని రాజీవ్ రెడ్డి గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**